కర్నూలు | నంద్యాల
వార్త
1 డిసెంబర్ 2025 సోమవారం పేజీలు 4

# భక్తుల రద్దీతో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు30, ప్రభాతవార్త :**
శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో నిండుకున్నాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. క్యూలైన్లు వద్ద వేచి ఉండే భక్తులకు వేకవజాము నుండి వేడి పాలు, అల్పాహారం, భక్తులకు శివసేవకులు అందజేసారు. ఆలయ గంగధర మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యాలో కార్తిక దీపాలను వెలిగించారు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం అలస్యంగా సాగుతుంది. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

# డ్రగ్స్ రహిత రాష్ట్రమే.. లక్ష్యం..!

**: మంత్రి టీజీ భరత్**



- ఈగల్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ
- డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో..
- నినాదం400 మంది యువత, మహిళలతో నగరంలో సైకిల్ ర్యాలీ






**కర్నూలు, నవంబర్ 30, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు వలన యువత చెడిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా - సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా ఆదివారం ఉదయం కర్నూలులో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" నినాదంతో జరిగిన ఈ ర్యాలీకి ఈగల్ విభాగాధిపతి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే. రవికృష్ణ పర్యవేక్షణ వహించారు. కొండారెడ్డి బురుజు నుంచి ప్రారంభమైన ర్యాలీ, యస్‌వి కాంప్లెక్స్ సర్కిల్, ఆర్.ఎస్. రోడ్డు, రాజ్ విహార్ మీదుగా డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసు కూడలి వరకు కొనసాగింది. దాదాపు 400 మంది యువత, మహిళలు సైకిళ్లపై డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..

• వివరాలు 2లో

# ఆదివారం.. వైద్యానికి సెలవు..!

- కోసిగి ఆసుపత్రిలో అందుబాటులో లేని అత్యవసర వైద్యసేవలు..
- శనివారం సాయంత్రం నుండి సోమవారం మధ్యాహ్నం వరకు వైద్యులు ఉండరు..
- అత్యవసరం అయితే అటు ఆదోని లేక ఇటు రాయచూరుకు వెళ్లాల్సిందే..
- సమయానికి వైద్యం అందక ప్రాణాలు పోయిన ఘటనలు ఎన్నో..
- పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు..



కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సాయంత్రం నుండి సోమవారం మధ్యాహ్నం వరకు వైద్యులు అందుబాటులో ఉండక పోవడంతో అనేక మంది కోసిగి, పరిసరాల ప్రాంతాల రోగులు అత్యవసర పరిస్థితుల్లో అటు ఆదోని లేక రాయచూరుకు వెళ్లివైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకుంది.. ఇక ప్రైవేట్ ఆసుపత్రిలే దిక్కుగా మారాయి..

2లో

**కోసిగి, ప్రభాతవార్త :**

# పోలీస్ స్టేషన్‌లో.. భూ..ధందా..!

- స్టేషన్ లోనే బలవంతపు అంగీకారం
- లబోదిబోమంటున్న రైతన్న..
- పోలీసుల ఏకపక్ష వ్యవహారంపై విమర్శలు..



పోలీస్ స్టేషన్ లో సెటిల్మెంట్లు చేయకూడదని నిబంధనలు చెబుతున్నాయి. ఎలాంటి వివాదాలు ఉన్నా చట్ట పరిధిలో కేసులు నమోదు చేసి.. కోర్టుకు పంపించాలి. అయితే సివిల్ పంచాయతీలు చేయడం చాలాచోట్ల సర్వసాధారణమైంది. తాజాగా ఓ భూమి వివాదంలో పోలీసులు అత్యుత్సాహంతో పోలీస్ స్టేషన్ లో బలవంతపు సెటిల్మెంట్ చేశారు. 15 రోజుల క్రితం కొన్న పొలాన్ని అదే ధరకు మరొకరికి అగ్రిమెంట్ చేయించి పోలీస్ సత్తా ఏంటో చాటుకున్నారు .

• వివరాలు 2లో

**వివరణ..**
ఈ విషయంపై పెద్ద కడుమూరు ఎస్సైని ప్రభాతవార్తా వివరణ కోరగా... తాము ఎలాంటి సెటిల్మెంట్ చేయలేదని అన్నారు. గురువారం రోజు బాధితుడిని స్టేషన్ కు పిలిపించుటకు కారణం అడగగా.. పక్క పొలం వాళ్లతో వివాదం మేరకు పిలిపించామన్నారు. అంతేగాక తిక్కన్నకు పొలం అమ్మిన వారు సైతం డబ్బు చెల్లించలేదని తమ వద్దకు వచ్చారన్నారు. ఆ విషయంలో కూడా తమకు సంబంధం లేదని, సివిల్ వ్యవహారం బయట చూసుకోవాలి అని చెప్పి పంపించామన్నారు.

# ఈకేవైసీతో.. ఉపాధి అక్రమాలకు..చెక్

- కొనసాగుతున్న ఈకేవైసీ ప్రక్రియ



**హాలహర్వి, నవంబరు30, ప్రభాతవార్త;**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు తావు లేకుండా నిజమైన ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీంతో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీలకు ఈకైవసీ చేయిస్తున్నారు. ఉపాధి పనులకు వెళ్ళే కూలీలు చేస్తున్న పనులపై జియో ట్యాగింగ్ చేస్తున్నారు. దీంతో ఉపాధి పనులకు వెళ్ళే పనులు చేసే కూలీలకు మాత్రమే వేతనం అందుతుంది. వివరాల్లోకి వెళితే... హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీలో దాదాపు 10,390 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు 13,847 మందికి ఉపాధిలో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయ్యాయి. 2,992 మంది కూలీలకు ఈకేవైసీ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. గతంలో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగాయని, స్థానికంగా లేని వారి పేర్లు మస్టర్‌లో ఎక్కించుకుని పనులు చేసినట్లు హాజరు వేసుకుని నిధులు స్వాహా చేశారు. ఇలంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు నిజమైన కూలీలకు న్యాయం చేయడం కోసం ప్రభుత్వం జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కూలీకి ఈకేవైసీ చేస్తోంది.

ఈకేవైసీ ప్రక్రియ నిర్వహిస్తున్నాం- చక్రవర్తి, ఏపీఓ, హాలహర్వి
ఉపాధి పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు జాబ్‌కార్డులో ఉన్న ప్రతి కూలీకి ఈకేవైసీ చేస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేస్తున్నారు. మండలంలో 10 వేల జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇంటింటికి వెళ్ళి వివరాలు సేకరించి కూలీల వివరాలను నమోదు చేస్తున్నాం.

# బొలెరో బోల్తా.. వ్యక్తి మృతి

**బేతంచర్ల, నవంబరు 30, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని రుద్రవరం గ్రామం సమీపంలో ట్రాలి బొలెరో బోల్తాపడి బోయ శ్రీకాంత్ (25) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు గ్రామంలో చామంతి పూలు తరలించేందుకు ఒకతోట నుండి మరో తోటకు వెళ్తుండగా స్మశానం వద్ద బొలెరో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో శ్రీకాంత్ తీవ్రగాయాలకు గురయ్యారు. చికిత్స నిమిత్తం బేతంచెర్లకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్యలక్ష్మీదేవి, కూతురు శరవాణి ఉన్నారు. ఈప్రమాదంలో మరో ఇద్దరు గాయపడినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# కొలనుభారతి క్షేత్రాన్ని.. టూరిస్టు హాబ్‌గా మార్చేందుకు కృషి

- కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైలం క్షేత్రంలో అడాప్ట్‌చేయడంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం
- క్షేత్రానికి వచ్చే భక్తులకోసం ప్రత్యేక డార్మెటరీ ఏర్పాట్లు

**కొత్తపల్లె, నవంబరు 30, ప్రభాతవార్తః**
నల్లమల అడవుల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రాన్ని టూరిస్టు హాబ్‌గా మార్చేందుకు కృషిచేస్తానని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన ఆదివారం శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావుతో కలిసి కొలనుభారతి అమ్మ వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనుభారతి క్షేత్రం శాశ్వతంగా అభివృద్ధి చేసేవిధంగా పనులు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైలం దేవస్థానంలో కలపడం సంతోషకరమైన విషయం అన్నారు. కొలనుభారతి క్షేత్రాన్ని టూరిస్టు హాబ్‌గా ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామన్నారు. ఇక్కడికొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అమ్మవారి సన్నిధిలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. శివపురం చెంచు గూడెం నుంచి అమ్మవారి క్షేత్రానికి బీట్‌రోడ్డు వేసేందుకు కృషిచేస్తానన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులక సేదతీరేందుకు ప్రత్యేక డారెమ్మెంటరీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం కొలనుభారతి క్షేత్రం అవరణలో ఉన్న కొలను పరిశీలించారు. ఇందులో భాగంగా మొదటి సమావేశం నందు శ్రీశైలందేవస్థానం ఈవో శ్రీనివాస మాట్లాడుతూ ఇక నుంచి అమ్మవారి ఆలయం కొలనుభారతి క్షేత్రం శ్రీశైలం క్షేత్రం నందు అడాప్ట్‌చేయడం జరిగిందన్నారు. కొలనుభారతి క్షేత్రాన్ని



అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేపడతామన్నారు. ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్యను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో శివపురం సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, పగిడ్యాల టిడిపి కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి, కొలనుభారతి క్షేత్ర ఆలయ చైర్మన్ వెంకటనాయుడు, క్లస్టర్ ఇంచార్జి నారపురెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరయాదవ్, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర స్థితిలో.. అలారుదిన్నె బ్రిడ్జి..!

- అలారుదిన్నె బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు, సైడ్ వాల్స్ దెబ్బతిన్న వైనం
- బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం

**దేవనకొండ, నవంబరు30, ప్రభాతవార్త;**
దేవనకొండ మండలంలోని అలారుదిన్నె బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుని మూడేళ్లు గడుస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ బ్రిడ్జి 1942లో బ్రిటీష్ కాలంలో నిర్మించారు. పురాతన బ్రిడ్జి కావడంతో బ్రిడ్జిపై రంధ్రాలు ఏర్పడి, సైడ్ వాల్స్ పడిపోయాయి. గతంలో కాస్త ప్యాచ్ వర్క్‌లు చేసినా మరలా గుంతలే అలానే దర్శనమిస్తున్నాయి. నిత్యం ఈ బ్రిడ్జిపై కర్నూలు నుంచి బళ్లారికి వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# వైసిపి పాలనలో.. దోచుకున్నారు.. దాచుకున్నారు..!?

: రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులో నాణ్యత లోపాలు
: ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ పనితీరు బిల్లుల మంజూరులో దోపిడి
: రూ21.80లక్షల ప్రజాధనం దుర్వినియోగం
: శ్రీపతిరావుపేట రైతు భరోసా కేంద్రం శిథిలవ్యవస్థ
: నాణ్యతలేని కట్టడాలపై అధికారుల నిర్లక్ష్యదోరణి
: నిద్రమత్తులో క్వాలిటి కంట్రోల్ అధికారులు
: రైతు కేంద్రం ముఖ ద్వారంలో ఉడిపోతున్న పిల్లర్స్
: నేలకు వరిగిన బేస్‌మట్టం, బండలు




**ఆత్మకూరు, నవంబర్29, ప్రభాతవార్త:**
గత వైసిపి పాలనలో రైతే రారాజు అంటూ అన్నం పెట్టే రైతన్న కష్టాని గుర్తించుకోని రైతుల వద్దకే పరిపాలన అందిస్తామని ఎంతో గొప్పగా చెబుకున్న ఆ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులో నాణ్యత లోపాలను గుర్తించకుండానే ఇష్టారాజ్యంగా కాంట్రాక్టరులతో పనులు చేయించుకోని రూ.21.80లక్షలు నిధులతో రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులను చేపట్టారు. ఆ ప్రభుత్వంలోనే రైతులకు ఎరువులు, విత్తనాలతో పాటు రైతులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు హాటహాసంగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. వైసిపి ఐదేళ్ళ పాలనలో రెండు సంవత్సరాల తర్వాత రైతు భరోసా కేంద్రాలు నిర్మించాలంటూ ఆ ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అయితే లక్షల రూపాయాల ప్రజాధనం దుర్వినియోగం చేసిన ప్రశ్నించే నాదేడు కరవైయ్యారు. నాలుగు సంవత్సరాలకే రైతు భరోసా కేంద్రం శిథిలావ్యవస్థకు చేరుకోని ముఖద్వారం ముందు ఏర్పాటు చేసిన 3పిల్లర్లు వాటి అంతకు అవే ఊడి క్రింద పడే







తరహాలో నిర్మాణ పనులు కాంట్రాక్టర్ చేపట్టడం రైతులను ఆచార్యానికి గురి చేసింది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల క్రింద పంచాయతీ రాజ్‌శాఖ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. గత ప్రభుత్వంలో నాణ్యతో పాలు చూడకుండానే బిల్లులు స్వాహా చేశారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రంలో బేసుమట్టం బండలు కుంగిపోయి నేల మట్టం వాలి పోయాయి. ఈ రైతు భరోసా కేంద్రంలో అధికారుల కన్న రాత్రివేళ సమయంలో విష స్పరాలకు నిలయంగా ఈ రైతు భరోసా కేంద్రాలను నిర్మించారని ఆ గ్రామ రైతులు, ప్రజలు వాపోతున్నారు. రైతులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నాణ్యత లోపాలు చూడకుండా ఇష్టరాజ్యంగా కట్టడాలు కట్టి నాణ్యత లోపాలతో ఉన్న రైతు భరోసా కేంద్రాలు నాలుగు సంతవ్సరాలకే శిథిలావ్యవస్థకు చేరుకోవడం ఇదే మొదటిసారని చెప్పవచ్చు.

• వివరాలు 2లో

# పడకేసిన.. పారిశుద్ధ్యం..!

- దోమల బాధతో నిద్రలేని రాత్రులు గడుపుతున్న ప్రజలు
- చోద్యం చుస్తున్న అధికారులు

**బండిఆత్మకూరు, నవంబరు 30, ప్రభాతవార్తః**
ప్రజల ఆరోగ్యంపై అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు అదేశాలు ఇస్తునే ఉన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై చర్యలు చేపట్టాలని అదేశాలున్నా బండిఆత్మకూరు మండలంలో మాత్రం చెవిటివాని చేవిలో శంఖు ఊదినట్లుగా అధికారుల తీరు ఉందని మండల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చాల గ్రామాల్లో డ్రైనేజీ పూడీకతీత పనులు చేపట్టకపోవడంతో డ్రైనేజీ పూర్తిగా కాల్వల్లో నిల్వవుండి పోయి దుర్వాసనతో పాటు దోమలకు అవాసాలుగా మారాయి. దోమల నివారణ కోసం ఫాగించేయడమే మరిచిపోయారు. మండలంలోని అధికారులు ప్రజల ఆరోగ్యభద్రత గాలికోదిలేశారనడంలో అతిశయోక్తిలేదు. పర్యవేక్షణ చేయాల్సిన మండల అధికారులు ప్రత్యేక అధికారి, చుట్టపుచూపుగా గ్రామాలకు వెళ్లిరావడం పరిపాటిగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అలసత్వం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్లే అడిగేవారు లేక చెప్పేవారు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని గాలికోదిలేశారు. ఇప్పటికైనా మండలంలోని పడకేసిన పారిశుద్ధ్యంపై దృష్టిసారించి ప్రజల ఆరోగ్యభద్రత బాధ్యతగా తీసుకొని పారిశుద్ధ్యపనులు దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని అయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# జీవన వీచికలు..భగవద్గీత శ్లోకాలు..



**కోసిగి, నవంబరు 30, ప్రభాతవార్త :**
**"సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ: అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ:"**
'సర్వ ధర్మాల యందు ఆసక్తిని, వాటి వలన ఆందోళనలను త్యజించి ఎవరు నన్నే(శ్రీకృష్ణుడిని) శరణు పొందుతారో అటువంటి వారిని నేను(శ్రీకృష్ణుడు) సమస్త పాపాల నుండి విముక్తుల్ని చేస్తాను'.. అని మోక్షసన్న్యాస యోగంలో శ్రీకృష్ణుడు తెలిపాడు.. అది భగవంతుడు భక్తులకు ఇచ్చి హామీ.. భగవద్గీత.. అది వేదాంతం.. జీవితాంతం చదవాల్సిన గ్రంథం.. ఇదీ అధునికత భావన.. కానీ మన జీవన గీతం రాగయుక్తంగా ఉండాలంటే. జీవన పయనం సుమధురంగా సాగాలంటే. జీవన వీచికలు సుగంధ భరితాలు కావాలంటే.. భగవద్గీత జీవిత అంతంలో కాదు, జీవితాంతమూ చదివి,ఆచరించాల్సిన జీవన వికాస గ్రంథం..ఇది తెలుసుకుంటే వికసిత వ్యక్తిత్వం తథ్యం!..పరిపూర్ణతసాధించడం సులభం.. భవద్గీత సంపూర్ణ జీవన వికాస గ్రంథం.. జీవితంలో ఆహార విహారాల నుండి ఆధ్యాత్మికపురోగతివరకు అన్ని అంశాలనూ క్షుణ్ణంగా వివరించిన గ్రంథం.. మనం ఏమి తినాలి.. ఎంత తినాలి.. ఎలా మాట్లాడాలి.. మనస్సునుఎలా నియంత్రించాలి.. అపజయాలను ఎలా ఎదుర్కోవాలి.. స్వధర్మాన్ని ఎలా నిర్వర్తించాలి..ఒత్తిడి లేకుండా కర్మలనుఎలా ఆచరించాలి.. అసంఘత్వాన్ని ఎలా అలవరచుకోవాలి.. ఇలా ప్రపంచంలో ఉంటూనే, అన్ని కార్యకలాపాలు నిర్వహిస్తూనే మననిత్యజీవనాన్ని ఎలా యోగంగా మలచుకోవాలో తెలియజేసే మహోన్నత అనుష్టాన గ్రంథరాజసం భగవద్గీత..

**గీతా మర్మం:-**ఆరోగ్యమే మహాభాగ్యం ఈ సూక్తిని వినని వారుండరు.. అయితే ఆ మహాభాగ్యాన్ని పొందడానికి ఏంచేయాలో భగవద్గీత సూచిస్తుంది..
**ఎంత తినాలి:-**ఎప్పుడు, ఎంత అవసరమో అంత ఆహారం, విశ్రాంతి ఈ దేహానికి ఇవ్వడం మొదటి ఆరోగ్య రహస్యం.. ఈ విషయాన్ని భగవద్గీత (6.16) శ్లోకాలలో భగవానుడు..'అర్జునా! మితిమీరి తినడం, పూర్తిగా తినకపోవడం, అతిగా నిద్రపోవడం, అస్సలు నిద్రపోకుండా ఉండటం.. అలాంటి వాడికి యోగం ప్రాప్తించదు' అని సూచించాడు.. అందుకే ఆహార విహారాల్లో నియమంగా ఉండాలని గీత బోధిస్తుంది.. మనం అనుకున్న కార్యాన్ని సాధించాలంటే 'అతి'కి దూరంగా ఉండాలి..ఇక మనం తినే ఆహారం జిహ్వకు ఆహ్లాదాన్ని ఇచ్చేదిగా కాకుండా, సులభంగా జీర్ణమయ్యేది గానూ, దేహానికి పుష్టిని ఇచ్చేదిగానూ ఉండాలని భగవద్గీత బోధిస్తుంది.. మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటి ఆహారం తీసుకోకూడదో భగవద్గీత 17-8,9,లలో సూచిస్తుంది..ముఖ్యంగా కారం, పులుపు, ఉప్పు, అతి వేడి, రసహీనం, దాహం కలిగించేవి, చల్లబడినవి, దుర్గంధపూరితమైనవి, కలుషితమైనవి తినకూడదు..ఈ ఆహార పదార్థాలు మందబుద్ధికి, చపలచిత్తానికి కారకాలు..మనస్సు చంచలంగా ఉంటే ఏ కార్యాన్నీ ఏకగ్రతతో చేయలేం.. నైపుణ్యం సాధించలేం..యోగి కావాలనుకున్నవాడు పై నియమాలను పాటించాలనీ లేకపోతే యోగం సాధ్యం కాదనీ భగవాన్ శ్రీకృష్ణుడు బోధించాడు.. అయితే కళ్లు మూసుకుని ధ్యానం చేయడమే యోగం కాదు, కళ్లు తెరచి కర్తవ్య నిర్వహణ చేయడం కూడా యోగమే అన్నది భగవానుడి భావన.. అందుకే భగవద్గీతను అర్జునుడికి కార్యరంగంలోనే బోధించాడు కానీ ఏ అరణ్యాల్లోనో కాదు. స్వధర్మ నిర్వహణ గురించి శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసిన బోధ మనందరికీ వర్తిస్తుంది..
**మనోబలమే మహాబలం:-**దేహపుష్టి ఎంత ఉన్నా, మనోశక్తి లోపిస్తే కార్యసాధనలో సఫలం కాలేం.. ఇందుకు అర్జునుడే నిదర్శనం.. అర్జునుడు మహా బలవంతుడు, మహా పరాక్రమశాలి..కానీ అతడిని మానసిక బలహీనత ఆవరించి కర్తవ్యవిముఖుడ్ని చేసింది.. అలాంటి పరిస్థితులో శ్రీకృష్ణుడు అర్జునుడిని ఉత్తేజ పరుస్తూ అతడిలోని అంతర్గత శక్తిని గుర్తు చేస్తూ ఇలా బోధించాడు..**'క్లైబ్యం మాస్మగం:** పార్థ నైతత్త్వయ్యూపపద్యతే: క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప' (భగవద్గీత-2,3).. దీనికి అర్థం.. అర్జునా! అధైర్యపడకు.. నీకు ఈ పిరికితనం తగదు.. లెమ్ము.. ఈ మనోదుర్బలత్వాన్ని వదలి కార్యోన్ము ఖుడవుకమ్ము.. మనం కూడా చాలా సందర్భాల్లో మనం చేయాల్సిన కార్యానికి అన్ని విధాల సిద్ధమవుతాం.. కానీ హఠాత్తుగా ఏదో ఒక తెలియని బలహీనత మనల్ని నిస్తేజుల్ని చేస్తుంది.. అలాంటి సమయంలో ఈ గీత బోధ మనం గుర్తు చేసుకోవాలి..అందుకే స్వామి వివేకనందుడు భారతజాతికి నిర్భయత్వాన్ని నూరిపోస్తూ ' ఈ ఒక్క శ్లోకంలో సమస్త భగవద్గీత సారం ఇమిడి ఉంది..పరిస్థితులకు భయపడి వెనుకకు తగ్గడం వల్ల సాధించేది ఏమీ లేదు.. అధైర్యపడి కర్తవ్యం నుండి వెనుకడుగు వేయడం వల దురదృష్టం పారిపోదు' అని అంటాడు.. అయితే ఎల్లవేళలా మనతో పాటు ఉంటూ మనల్ని ఉత్తేజపరచే మార్గదర్శకులు దొరకడం సాధ్యంకాకపోవచ్చు.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి.. అందుకు భగవాన్ శ్రీకృష్ణుడు ఎల్లప్పుడూ ఇంకొకరిపై ఆధారపడటం మంచిది కాదని (భగవద్గీత-6-5) చెబుతూ 'ఉద్ధరేదాత్మ నాత్మానం' మనిషి తనను తాను ఉద్ధరించుకోవాలి, తన పతనానికి తానే కారణం కాకూడదు.. తనకు తానే మిత్రుడు, తనకు తానే శత్రువు' అంటూ స్వీయశక్తిపై ఆధార పడాలని బోధించాడు..విదేశీయులు మన 'భగవద్గీత'ను చదివి వ్యక్తిత్వ వికాసం, మేనేజ్‌మెంట్ మెళుకువలంటూ సదస్సులు నిర్వహిస్తుంటే మనం వాటిలో పాల్గొని అద్భుతమంటూ వారిపై పొగడ్తల వర్షం కురిస్తున్నాం..అయితే భగవద్గీత ఓ పురాణ గ్రంథమని, దాన్ని పారాయణం చేసి పూజాగదికే పరిమితం చేస్తున్నాం.. అంతేగానీ, అది కేవలం పారాయణానికే కాదు. మన జీవన గమనంలో దారి దీపమని గ్రహించలేకపోతున్నాం.. ప్రఖ్యాత అమెరికా రచయిత హెన్రీ డేవిడ్ థోరో 'నేను ప్రతిరోజూ ఉదయాన్నే భగవద్గీత సందేశసారంతో నా బుద్ధికి స్నానం చేయిస్తాను'..అన్న మాటలు మనందరికి కనువిప్పు కావాలి..

## ఆదివారం వైద్యానికి సెలవు!

**(మొదటి పేజీ తరువాయి ) :** రోగికి ఎంత సీరియస్‌గా ఉన్నా ప్రాణాలు పోవాల్సిందే గాని వైద్యం లభించదు.. గతంలో అనేక సంఘటనలు జరిగినా వైద్యుల్లోమార్పు రావడం లేదు.. అత్యవసర వైద్యం చేయాల్సిన డాక్టర్లు శనివారం రోజే తమ తమ ఊర్లకు వెళ్తున్నారు..దీంతో రోజులకుఅందుబాటులో లేక పోవడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం.. వైద్య సిబ్బందికి 24 గంటలు రోగులకు వైద్యం అందించాల్సినడాక్టర్లు సరైన సమయంలో ఉండక పోవడంతో ఆదోనికి లేక రాయచూరుకు వెళ్లే లోపు ప్రాణాలు పోయిన ఘటనలు ఉన్నాయి..ఏదైనా అనుకోని అనారోగ్య సమస్య ఎవరికైనా వస్తే సకాలంలో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని దీంతో అత్యవసరవైద్యం అందించవలసి వస్తే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పలువురు గ్రామీణ, పట్టణ ప్రజలు భయాందోళనలకుగురవుతున్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో అని్న రకాల వైద్య సదుపాయాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, అక్కడడాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కర్నూలు వైద్యశాఖ అధికారులకు కోసిగి ప్రజలు పలుమార్లువివిధ దశల్లో వినతి పత్రాలను అందించారు..అయినా చర్యలు శూన్యమని తెలుపుతున్నారు..ఇక వైద్యలు 24 గంటలుఅందుబాటులో ఉండాల్సింది పోయి శనివారం నుండే వైద్యులు ఉండకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు.. అయినా అధికారులు పట్టించుకోకపోవడం వలన పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు..ఉన్నత వర్గాలకు చెందిన వారు అత్యవసర వైద్యం కోసం ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు.. అదే పేద మధ్య తరగతి వారు వెళ్లాలంటే వారికి స్తోమత లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుపుతున్నారు..ముఖ్యంగా ఆదివారం వ్యాపార సంస్థలు లాగా సెలవు తీసుకోవడం చాలా విడ్డూరంగా ఉందని దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగిన చర్యలుతీసుకోవాలని కోసిగితో పాటు పరిసరాల ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు..

## డ్రగ్స్ రహిత రాష్ట్రమే.. లక్ష్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు తదితరులు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై కఠిన చర్యలు తీసుకుంటోందని, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కర్నూలు జిల్లాలో డ్రగ్స్ వినియోగం తక్కువగా ఉండటం సంతోషకరమని, పూర్తిగా నిర్మూలించేందుకు సమాజం కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన ఏ సమాచారం ఉన్నా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ వ్యతిరేక పోరాటం ప్రతి పౌరుడి బాధ్యత అని, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. సమాజం మొత్తం కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. ఈగల్ ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక ఆపరేషన్లు, అవగాహన కార్యక్రమాలు, విదివీలిది మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ అనేది సమాజానికి అంటుకునే మహమ్మారి అని, దీనిని పూర్తిగా తరిమికొట్టే దిశగా ఈగల్ విభాగం పనిచేస్తోందని చెప్పారు. డ్రగ్స్ సంబంధిత సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ విభాగంతో కలిసి డ్రగ్స్ నిర్మూలనలో రెడ్ క్రాస్ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండ్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్, ఈగల్ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, సెట్‌కూర్ సియువో, రెడ్ క్రాస్ ప్రతినిధులు, సాయి స్పోర్ట్స్ యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో.. దోచుకున్నారు.. దాచుకున్నారు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏదైన ఒక భవనం నిర్మించాలంటే కనీసం 10 సంవత్సరాల నుంచి 100 సంవత్సరాల వరకు కట్టడాలు ఉంటాయి. లక్షల ప్రజా ధనం దుర్వినియోగం చేసిన చరిత్ర వైసిపి ప్రభుత్వానికి దగ్గిందని చెప్పవచ్చు. విష సర్పాలకు నిలయంగా రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి ఏదిఏమైన్నప్పటికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అన్ని విదాలుగా మౌళిక సేవలు కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాలలో అందిస్తున్న సేవలతో పాటు రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పరికరాలు అధికారుల సమావేశాలు ఈ రైతు భరోసా కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. వైసిపి పాలనలో దోచుకో.. దాచుకో.. అనే చందంగా రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పలువురు రైతులు వాపోతున్నారు. మరికొన్ని రైతు భరోసా కేంద్రాలలో నిర్మాణ పనులు పూర్తయిన బిల్లులు కూటమి ప్రభుత్వంలో అందించే విదంగా ఆ ప్రభుత్వం ముందుకు వెళ్తాంది. నాణ్యత పరిణామాలు, క్వాలిటి కంట్రోల్ అధికారుల నిద్రమత్తు వీడకపోతే ఇలాంటి రైతు భరోసా కేంద్రాలు నాలుగు సంవత్సరాలకే ఎన్ని శిథిలావ్యవస్థకు చేరుకుంటాయో చెప్పలేము. వైసిపి పాలన అధికారంలో ఉన్నప్పుడు ఈ రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులు, బిల్లులు పూర్తిగా అందిన్నట్లు పంచాయతీ రాజ్‌శాఖ అధికారుల గణంకాలు తెలుపుతున్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని రైతు భరోసా కేంద్రానికి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసే విదంగా చొరవ తీసుకోవాలని గ్రామీణ ప్రాంత రైతులు వాపోతున్నారు.

## పోలీస్ స్టేషన్‌లో.. భూ..ధందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు, నవంబర్ 30, ప్రభాతవార్త : పెద్ద కడుమూరు మండలం ముచ్చిగిరి గ్రామానికి చెందిన కురువ తిక్కన్న నెమలికల్లు గ్రామంలోని సర్వేనెంబర్ 25బీ లో 1.84 ఎకరాల భూమిని ఈడిగ హనుమప్ప, రామాంజనేయులు అనే వారి వద్ద కొన్నాడు. అందుకు సంబంధించి అక్టోబర్ నెల 24వ తేదీన అగ్రిమెంట్ చేయించుకున్నాడు. అయితే అగ్రిమెంట్ జరిగిన సమయం నుంచి సదరు భూమిని తమకు అమ్మాలంటూ ఇతరులు హనుమప్పను సంప్రదించారు. అందుకు ఆయన అంగీకరించలేదు. ఆ క్రమంలో కొంత వివాదం నడిచింది. చివరకు తిక్కన్నకు నిర్ణయించిన ధర క న్నా అధికంగా ఇస్తాం అని చెప్పారు. అయినప్పటికీ హనుమప్ప, రామాంజనేయులు కురువ తిక్కన్నకే పొలం అమ్ముతామని తీర్మానించారు. ఆ మేరకు తిక్కన్న నవంబర్ నెల 15వ తేదీన విక్రయ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీంతో సదరు భూమిని కొనాలని ప్రయత్నించి విఫలమైన వారు పెద్ద కడుమూరు పోలీసులను సంప్రదించారు. దీంతో నవంబర్ 27న గురువారం ఉదయం ఇద్దరు పోలీసులు కురువ తిక్కన్నను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. సదరు భూవివాదం పై మాట్లాడారు. సదరు భూమిని తాము చెప్పిన వారికి అమ్మేయాలని పోలీసులు సూచించారు. అసలా పొలాన్ని కొని వారం రోజులు కూడా కాలేదని చెప్పడమే కాక.. తాను పద్ధతి ప్రకారం డబ్బు ఇచ్చి కొన్నానని తిక్కన్న సమాధానం ఇచ్చాడు. అయినప్పటికీ తిక్కన్న ససేమీరా అనడంతో పోలీసుల స్టైల్లో అతనిని బలవంతంగా ఒప్పించి.. చివరకు సదరు భూమి అమ్మేందుకు బలవంతంగా ఒప్పించారు. పోలీసులకు ఎదురు తిరిగి మాట్లాడే ధైర్యం లేని తిక్కన్న అక్కడి నుండి వచ్చేశారు. కాగా అగ్రిమెంట్ మేరకు సోమవారం సదరు భూమిని పోలీసులు చెప్పిన వారికి అమ్మడంతో పాటు రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంది. మరి రిజిస్ట్రేషన్ చేయించడమా.. లేక పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించడమా అనే ఆలోచనలో బాధితుడు ఉన్నాడు. ఏది ఏమైనా ఇలాంటి విషయాలు పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయి.

## పత్తికొండ రైతు బజారులో కనిపించని సూపర్‌వైజర్

**పత్తికొండ,నవంబరు 30,ప్రభాతవార్త:** స్తానిక రైతు బజారును పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ ఎప్పుడు విధులలో కనిపించడం నిర్లక్ష్యం వహిస్తున్నడని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు రైతు బజారు భవనాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించేందుకు సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఆయన ఎప్పుడు విధులకు హాజరు కావడంలేదని, దీనికి సంభందించిన పై అధికారులు సైతం ఇక్కడ దృష్టి పెట్టడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రైతు బజారికి వచ్చే ఆదాయం ఎక్కడి పోతుందో, దానిని ఎవరు ధుర్వినియోగం చేస్తున్నరో తెలియని పరిస్థితి, పర్యవేక్షణ సూపర్ వైజరు ఒక్క రోజు కూడా రైతు బజారికి వచ్చిన దాకలాలు లేవు, సంభంధిత ఉన్నతాధికారులకు నెలనెల మామూళ్ళు అందుతున్నాయనే విషయంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. పత్తికొండ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోనే ఇలా ఉంటే సంభంధిత అధికారులు ఏ డ్యూటి చేస్తున్నారో వారికే తెలియాలి. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతు బజారుపై చొరవ చూపి ఆదాయ వనరులు పక్కదారి పట్టకుండా చూడాల్సిన భాధ్యత ఎంతైన ఉంది.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**వెలుగోడు,నవంబరు 30,ప్రభాతవార్త:** స్తానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో నంద్యాల విష్ణ హాస్పటల్ సహకారంతో నిర్వహించిన ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని వెలుగోడు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూపం అభిమన్యుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారికి వైద్య సేవలు అందించడం హార్షణీయమన్నారు. ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు కొనసాగించారు. వైద్య శిబిరంలో విష్ణ హాస్పటల్ వైద్యులు ఎముకల కీళ్ళ వ్యాధి నిపుణులు డా.జె.వికాష్, కంటి వైద్య నిపుణులు డా.పి.కృష్ణ, సాహితి ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా.వెంకట మనోహార్ పాల్గొని దాదాపు 400 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో వైద్యుల సూచనల మేరకు పలువురికి ఈసీజి, బీపి.షుగర్, ఎముక సాంద్రత, పి.ఫ్రీఫ్.టి.టెస్ట్ మరియు కంటి పరీక్షలు నిరర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్లను, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్యాక్రమం విజయవంతం కావడానికి కాకులైన లిటిల్ ఏంజిల్స్ పాఠశాల యాజమాన్యం డాక్టర్.ఎం.ఎఫ్.ఇమ్మానియేల్, ఆఫియా ప్రశాంతలను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## గురుకులం విద్యార్థినీ సన్మానించిన తెదేపా నాయకులు



**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త**
ఏపి ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ వేదికగా ప్రతిభ కనపరచిన వెల్దుర్తి అంబేద్కర్ గురుకులం విద్యార్థినీ గాయత్రిని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌తో పాటు తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు చేరుకున్న బలరాంగౌడ్, నాయకులు రామక్రిష్ణఆచారి, పాఠశాల ఛైర్మెన్ బాబురావుతో కలిసి ఆ విద్యార్థినీకి శాలువ కప్పి సత్కరించారు. బలరాంగౌడ్ తనవంతుగా ఆ విద్యార్థినీకి రూ.10వేల నగదు,గౌతమబుద్ధుని విగ్రహాంను అందజేశారు. రామక్రిష్ణఆచారి ఆ విద్యార్థినీకి రూ.2500 నగదును అందించారు.అదేవిధంగా వచ్చిన అతిథి డిసిఓ శ్రీదేవిని సైతం వారు సన్మానించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన, తెదేపా నాయకులు రామచంద్రనాయుడు, బజారు,రాంబాబు,కిరణ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉండాలి



**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త**
విద్యార్థులను పాఠశాలకు తీసుకువచ్చే బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉండాలని కర్నూలు సీనియర్ ఎంవిఐ కె.రవీంద్రకుమార్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు.పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.రోడ్డుపై నడుచునప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.ప్రభుత్వ జిఓ 185జి గురించి,ఇతర చట్టాల గురించి ఆయన వివరించారు.ఇటీవలె గుడ్ సమ్మిరటన్ యాక్ట్ గురించి విద్యార్థులకు వివరించారు.ఆ పాఠశాల బస్సును తనిఖీ చేశారు. అదేవిధంగా శ్రీశారదవిద్యానికేతన్ పాఠశాలను సైతం సందర్శించారు. ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.విద్యాసంస్థల నిర్వాహకులు జి.శంకరయ్య, పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్,ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయి, కరస్పాండెంట్‌లు జి.రమణాచలం,జి.హరినాథ్,జలప్రతాప్,కాత్యాయినీ మేడం పాల్గొన్నారు.

## ఐ.ఆర్.ఎస్.కు ఘన సన్మానం



**నందికొట్కూరు,నవంబరు 30,ప్రభాతవార్త:** స్తానిక సి.ఎస్.ఐ. చర్చిలో వెలుగోడు గ్రామానికి చెందిన వేల్పుల ఆనంద్‌కుమార్ ఐ.ఆర్.ఎస్.గా పదోన్నతి పొందడంతో నందికొట్కూరు మాల మహానాడు నాయకులు ఆదివారం డాక్టర్. వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువలతో పూలమాలు వేసి ఘనంగా సన్మానించి అభినంధనలు తెలిపారు. మాల మహానాడు నాయకులు పెరుమాళ్ళ మధు, బండారి శ్రీను, నల్లమల ఏసన్న, శేఖర్, శెట్టి కిషోర్, ధర్మరాజు, చెరుకు నడిపన్న, రవికుమార్, విల్సన్, నాగేంద్ర పాల్గొన్నారు.

## విఆర్‌ఏలు డిశంబరు 16న సిసిఎల్‌ఏ ముట్టడి




**పగిడ్యాల, నవంబరు 30, ప్రభాతవార్త :**
రాష్ట్ర విఆర్‌ఏల జెఏసి పిలుపు మేరకు డిశంబరు 16న చేపట్టిన సిసిఎల్‌ఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో విఆర్‌ఏలందరు పాల్గొని విజయవంతం చేయాలనీ విఆర్‌ఏల మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు రామమద్దయ్య, వెంకటరమణ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం మండల విఆర్‌ఏల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ విఆర్‌ఏలకు వెంటనే పేస్కేల్ మంజూరు చేయాలనీ, ప్రమోషన్ కోటాను 70శాతంకు పెంచాలనీ, నామినీలుగా ఉన్న విఆర్‌ఏలను వెంకటనే రెగ్యులర్ చేయాలనీ కోరుతూ న్యాయమైన డిమాండ్ ్ల సాధన కోసం సిసిఎల్‌ఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో విఆర్‌ఏలు అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రామమద్దయ్య, వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## క్రికెట్, త్రోబాల్ గేమ్స్‌కు అసక్తిగల ఉపాధ్యాయులు పేర్లు నమోదుచేసుకోవాలి



**రుద్రవరం, నవంబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబరు 2న నిర్వహించే క్రికెట్, త్రోబాల్ గేమ్స్‌లకు అసక్తిగల ఉపాధ్యాయులు తమ పేర్లను నమోదుచేసుకోవాలని ఆదివారం ఎంఈవో వీరరాఘవయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషుల విభాగానికి అసక్తిగల ఉపాధ్యాయులు ఎర్రగుడిదిన్నె పిఈటి దాస్‌కు 8919726558కి ఫోన్‌చేసి తమపేర్లు నమోదుచేసుకోవాలి, అలాగే త్రోబాల్ పోటీలకు అసక్తి గల మహిళా ఉపాధ్యాయులు ఏపీ మోడల్ స్కూల్ పీఈటీ శ్రీనివాసులు 9948223709కు ఫోన్‌చేసి తమ పేర్లు నమోదుచేసుకోవాలని ఆయన తెలిపారు. మండలస్థాయి జట్టు జాబితాను జిల్లాస్థాయికి పంపడానికి అసక్తిగల ఉపాధ్యాయులు తమ పేర్లు నమోదుచేసుకోవాలన్నారు.

## శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత పోటీలకు విశేష ఆదరణ



**నంద్యాల హాస్పటల్,నవంబరు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని క్రాంతి నగర్ కేంద్రంలో శ్రీరామచంద్ర మిషన్(హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత పోటీలకు విశేష ఆదరణ లభించింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమద్భగవద్గీత యొక్క విశిష్టతను అందులోని శ్లోకానికి సంభంధించి తాత్పర్యం పోటీలకు నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు దాదాపు 250 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ జడ్జి శివ్వసాద్ మాట్లాడుతు భవద్గీత పట్ల చిన్నారులలో ఇప్పటి నుండి ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా భగవద్గీత యొక్క శ్లోకాలను అవలంబించి భావితరానికి మీరు ఆదర్శంగా నిలవాలన్నారు. శ్రీమాన్ దివి హాయగ్రీవాచార్యులు మాట్లాడుతు భగవద్గీత క్యాక్రమానికి ఇంత మంది చిన్నారులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహించిన శ్రీరామచంద్ర మిషన్ నిర్వాహాకులను అభినంధించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహించారు.

## కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా పూజలు



**చాగలమర్రి, నవంబరు 30, ప్రభాతవార్త:**
మండలంలోని రాంపల్లె గ్రామంలో ప్రజల సహకారంతో జీర్ణోద్ధరణ చేసి శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆదివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గ్రామస్థులు అనంతరం గంగుల ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మహిళ భక్తులు విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర ్పంచ్ మహమ్మద్ సోహెల్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, మాజీ ఎంపీపీ రఘునాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల రఘురామయ్య, రమణారెడ్డి, గ్రామపెద్దలు మురళీమోహన్‌రెడ్డి, తోపుల లక్ష్మీ రమణ, పుల్లారెడ్డి, పాల ఉశేన్‌రెడ్డి, చిన్నపుల్లయ్య, రామకృష్ణ, సర్పంచ్ గోవిందయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే**



**మహానంది, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రజా సమస ్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కర్నాటక రాష్ట్ర శాంతినగర్ ఎమ్మెల్యే ఎన్ఏ హరిష్ పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహా యాదవ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఏఈసీసీ అబ్జర్వర్ హారిష్, పీసీసీ జనరల్ సెక్రెటరీ సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి మధుసూదన్ యాదవ్, కేకే ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలంల ఇంచార్జీ ఇస్మాయిల్, ఆళ్లగడ్డ హుస్సేన్ బాష, మండల అధ్యక్షుడు షంషీర్ బాషా, నాగచంద్రుడు, పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం

**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త**



వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఎల్లమ్మ ఆలయ రహదారిలో ఉన్న బొమ్మన, ఆర్యవైశ్య, బ్రహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు వేదపండితుల మంత్రాలతో గ్రామపెద్దలు, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాకాలం సమయంలో అంత్యక్రియలు చేసే సమయంలో ఇబ్బందులు కలుగకుండా 20 అడుగుల ఎత్తులో స్లాబ్,రెండు ఐరన్ బీడ్ ఫిల్లర్లు,శివాలయం,అస్థికలు భద్రపరచేందుకు లాకర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెట్ల పెంపకం చేపడతామన్నారు. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో రూ.20లక్షలతో చేస్తున్న నిర్మాణ పనులకు నిధుల సేకరణ ప్రారంభించామని ఆర్యవైశ్యసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, తిరివీధి సాయిప్రసాద్,తిరివీధి రమేష్, సముద్రాల సురేష్,ఒంగోలు సాయి, తిరివీధి సుధీంద్ర, అత్తులూరి క్రిష్ణకిరణ్ పాల్గొన్నారు.,

## ద్విత్వా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ సూచనలు**

**గడివేముల, నవంబరు30, ప్రభాతవార్త;** ద్విత్వా తుఫాన్ వల్ల గడివేముల మండలంలో వర్షం కురిసే అవకాశం ఉందని, రైతులు వివిధ పంటల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి(ఏఓ) పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మంలంలో అధిక విస్తీర్ణంలో సాగుచేసిన వరి, జొన్న, మొక్కజొన్న, మినుము పంటల్లో రైతులు కొన్ని యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు.

**- వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ప్రస్తుతం వరి పంట గింజ గట్టిపడే దశ మరియు పూత దశలో ఉందని, ఈ వర్షాల వల్ల గింజలు రాలడం, రంగులు మారడం, వివిధ బ్యాక్టీరియా ఎండకు మరియు మామిడి తెగులు వ్యాపించే ప్రభావం ఉందన్నారు. అధిక వర్షాల వల్ల గింజలు వెంటనే మొలకెత్తే అవకాశం ఉందన్నారు. పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలన్నారు. ఎక్కువగా నీరు నిలిచిన చోట పెద్ద కాలువలు చేసి మోటార్ల ద్వారా ఆ నీటిని తొలగించాలన్నారు. గింజలు రంగు మారడం, మామిడి తెగులు, మానిపిండి తెగులు వ్యాప్తి నివారించడానికి 2.5 లీటర్ల ప్రీసకోనజోల్ పిచికారి చేయాలన్నారు. నిలిచిన లేదా పడిపోయిన పంటల కంకిలో మొలకలు కనపడితే 5 శాతం ఉప్పు ద్రావణం (50 గ్రాముల స్పటిక ఉప్పు/ లీటర్ నీటికి) కలిపి పిచికారి చేయాలన్నారు. ఇది మొలకలు మరియు రంగు మార్పును తగ్గిస్తుందన్నారు. కోత సమయంలో అకాల వర్షాలకు నేలకొరిగే అవకాశం ఉందని, దీంతో పాటు పడిపోయిన చేసుల నుంచి వచ్చే ధాన్య మిల్లింగ్ సమయంలో విరిగిపోయి నూకయ్యే వచ్చే అవకాశం ఉందన్నారు. కోత కోసిన పొలంలో ఉన్న పసలు వర్షానికి తడిచినట్లయితే నీరు పూర్తిగా బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారి చేయాలన్నారు. జొన్న, మొక్కజొన్న పంట మొలకెత్తే దశ నుంచి శాకీయ దశలలో ఉన్నదని, పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలన్నారు. ఎకరాకు 20-30 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ ఎరువులు పైపాటుగా వేయాలన్నారు. నేల ఇంకా తడిగా ఉంటే రెండు శాతం యూరియా లేదా 5-10 గ్రాములు 19-19-119 చొప్పున లీటర్ నీటికి కలుపుకుని పైపాటుగా పిచికారి చేసుకోవాలన్నారు. మొవ్వ తులసి ఈగ/కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువ రావడానికి అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు క్లోరంట్రా నీలిప్రోలు 0.3 మి.లీ./లాం సైహాలోట్రిన్ 0.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆకు ఎండు తెగులు ఆంథ్రాక్నోస్ మరియు బూజు తెగులు ఉధృతి ఎక్కువైనట్లయితే నివారణకు వర్షం ఆగిన తర్వాత మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా ప్రాపికోనజోల్ ఒక మిల్లీ లీటర్ పిచికారి చేసుకోవాలన్నారు. పంట కోత పూర్తయిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లోకి తరలించుకోవాలన్నారు.

# తుఫాన్‌ను తట్టుకున్న ప్రకృతి పంట

**నంద్యాల, నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ వెలుగోడు మండల గుంతకందనాల గ్రామానికి చెందిన 52 ఏళ్ల రైతు ముర్తుజా బాష పండించిన ప్రకృతి వ్యసాయ సాగులో సాగు చేసిన వరి పంట మొంథాతుపాన్ తట్టుకుని మళ్లీ జీవము సోసుకుంది అయన చేస్తున్న ప్రకృతి వ్యవ సాయంతో అయన జవనశైలి మారింది. ఎక్కువ ఖర్చులు తక్కువ లాబాలు మట్టి శక్తి తగ్గిపోవ డము ఇలా ఎన్నో సమస్యలతో బెరిదిపోయిన అయరకు పకృతివ్యవసాయం కొత్త అశను ఇచ్చింది. ఇదే సమయంలో 2025 వచ్చిన మొంథా తుపాన్ లో బాష పొలానికి ఒక పెద్ద పరీక్ష తుపాన్ తర్వాత ప్రకృతి వ్యవసాయన ఎంత శక్తి వంతమై నదో అందరికి బలంగాఅర్థమయ్యేలా చేసింది.



**ప్రకృతి వ్యవసాయానికి మార్కు ఒక్క నిర్ణయంమార్గం మారింది(2021) :** మూర్తుజా బాష మాటలో దాదాపు పదేళ్లకు పైగా బాస రసాయన వ్యవసాయం చేశాడు. ప్రతి సంవత్సరము ఎరువులు పురుగుమందులు కూలీ ఖర్చు పెరిగే కొద్ది లాబాలు తగ్గిపోయాయి నేల గిట్టపడిపోయింది.నీటిని పీల్చుకొని స్థితికి చేరిందన్నారు. పురుగుల సమస్యలు తీవ్రంగా పెరిగాయని 2019లో బారీ నష్టంతో పూర్తిగ విసిగి పోయిన సమయంలో ప్రకీతి వ్యవసాయ అదికారులు కలిశానని చెప్పారు. దీనితో వారు ప్రకీతి వ్యవసాయంపై ప్రోత్సహించారు. నేలను ప్రకీతి మార్గంలో ఆరోగ్యవంతం చేస్తే పటం అదే బలపడుతుందని వివరించారు. మొదట ద్రవ జీవామృతం నీమాస్త్రం వాడుతూ ట్రయల్ చేశా న్నారు. చిన్న చిన్న మార్పులు వెంటనే కనిపించా యన్నారు. పరుగులు తగ్గడముమట్టిమొత్తగా మారడము తక్కుక ఖర్చుతో పంట నిలబడటము మొదలైయందన్నారు. దీనితో రసాయనాటు మట్టిని నాశనము చేస్తున్నాయని గమనించానని చెప్పారు.

**2021 ప్రకీతి వ్యవసాయానికి పూర్తి మార్పు :** 2021లోనే రసాయానికి పూర్తిగ ఖప్పస్తి చెప్పి ఉకరా పొలంలో 100శాతము ప్రకృతి సాగునే ప్రారంబించానన్నారు. మట్టిలో జీవక్రియ పెంచ డానికి ద్రవ జీవామృతము మట్టి నిర్మాణాన్ని మెరుగుపరచడానికి ఘన జీవామృతం సహజ పురుగు నియంత్రణకు నీమాస్త్రంమొక్క పెరుగుదల కు దశ పర్ణి కషాయం వాడడంమొదలు పెట్టాన న్నారు. అత్యంత ముఖ్యమైన మార్పు మాత్రము సియండియస్ పద్దతి పంట వేసేముందు 25 రకాల గింజలను పొలంలో వెదజలానన్నారు. పప్పుదాన్యలు కూరగాయలు అకుకూరలు నూనె గింజలు వేరుశనగలు శనగలు మొదలైనవి ఇవి మట్టికి నిరంతరము జీవగుణం తేమ నిలుపుదల ఎరువులాంటి పచ్చపదార్థము రూట్ చానెల్స్ పెరుగుదల పురుగు నియంత్రణ మరియు సూక్ష్మజీవుల పెరుగుదల ను అందిస్తాయన్నారు. నెలల్లోనే మార్పు స్పష్టమైఇ. మట్టి మళ్లీ జీవంతో నిండిపోయిందన్నారు. పురుగులు తగ్గాయి నీరు సులబంగా ఇంకిపోయిందన్నారు.

**ఎరవులతో కాదు,జీవంతో సాగిస్తున్నాను : బాష** గతంలో నేను ఎరువులతో వ్యవసాయం చేసేవాడిని ఇప్పుడు మట్టి జీవంతో నిండిపోయిందన్నారు. ప్రకతి వవసాయంపై నాకు మళ్లీ నమ్మకము ఇచ్చంది.

**ప్రకృతి వ్యవసాయం రైతులకు మార్గం దీపం :** మురుత్తుజాభాష విజయం గ్రామంలోని ఇతర రైతులకు అదర్శంగా మారింది. తక్కువ ఖర్చుతో మట్టిని బలపరియే ప్రకృతి పద్దతులు తీవ్ర వాతావరణ మార్పుల్లో కూడా పంటను రక్షించగలవని అయన నిరూపించారు.

## పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలి..



**కోసిగి, నవంబరు 30, ప్రభాతవార్త :** ప్రతి తల్లి తన పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు, బలిష్టంగా ఎదిగేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అంగన్‌వాడీసూపర్‌వైజర్ కాత్యాయిని అన్నారు..శనివారం అంగన్‌వాడీ కేంద్రాల రెండో సెక్టర్ పరిధిలోని 9వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకుఈసీసీఈ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3 నుండి 5సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అలాగే ఆట పాటలతో విద్య గురించి పిల్లలనుఅంగన్‌వాడీ కేంద్రానికి అలవాటు చేయడం వలన కలిగే ప్రయోజనాలు గురించి సూపర్‌వైజర్ తల్లులకు, గర్భవతులకు తెలిపారు..ముఖ్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాల మేరకు ప్రతి పిల్లవాడు తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న పిల్లలకు ఎలాంటిపౌష్టికాహారం అందించాలో అది ఎలా తయారు చేయాలో తెలియజేసారు..వీటికి సంబందించి ఒక పాత్రలో బియ్యం, కంది, శనగ, మినప పెసరపప్పులను తీసుకుని వాటినన్నింటిని ఉడకబెట్టి అనంతర బాగా రుద్దిన తరువాత అందులో కొంచెం ఉప్పు వేసిఅంతా మెత్తగా అయిన తరువాత అందులో కాస్తా నెయ్యి కలిపి బిడ్డకు తినిపించడం వలన బిడ్డకు తగిన బరువుతో పాటు ఎత్తుపెరిగి ఆరోగ్యంగా ఉంటారని తల్లులకు సూచనలు చేసారు. అనంతరం ఈ పౌష్టికాహారం ఎలా తయారు చేయాలో ప్రత్యక్షంగాచేసి చూపించారు.. రెండో సెక్టర్‌కు సంబందించిన 8,9,10,11,12,13,14,15,18,19 అంగన్‌వాడీ కేంద్రాలు,లూసమ్మ, శైలజ, జ్యోతి, వెంకటమ్మ, నాగలక్ష్మి, వరలక్ష్మి, భీమలింగమ్మ, దేవి, నాగవేణి, లత, తదితర అంగన్‌వాడీ టీచర్లుతల్లులు, బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.**5వ అంగన్‌వాడి కేంద్రంలో:-**కోసిగిలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో హెప్సి బారాణి ఆధ్వర్యంలో ఈసీసీఈ దేను పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు..

## మరణించిన పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగం కల్పించాలి



**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :** మరణించిన పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని 14వ రోజు నిరాహార దీక్షలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ముందు చనిపోయిన 13మంది కార్మికుల కుటుంబ సభ్యుల తో ఏర్పాటుచేసిన నిరాహార దీక్షలో 14వ రోజు వినూత్నంగా మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తంచేశారు. కార్మికులపై కనికరం లేకుండా వారి కుటుంబాలను బజార్ కి ఈడ్చడం చాలా బాధాకరమని, జీవో నెంబర్ 25 ప్రకారం మున్సిపల్ కార్మికులు సహజ మరణం అయితే ఆ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు 2 లక్షల, ప్రమాదంతో మరణించిన కార్మికులకు 5 లక్షలతో పాటు కారుణ్య నియమం కింద ఉద్యోగం కల్పించాలి. కానీ అందుకు భిన్నంగా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తీ చేశారు. మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, కిరణ్, రాజు, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, రాజీవ్ పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 30, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు ఏలూరు వాస్తవ్యులు టి.జగన్నాధం అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## డోన్ యూటీఎఫ్‌కు నూతన సారథ్యం



**డోన్, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆదివారం డోన్ పాతపేట హైస్కూల్ నందు యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంతో ప్రారంభమైంది. మండల అధ్యక్షుడు లక్ష్మీ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డోన్ మండల యుటిఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియను యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బి.వై.సుబ్బారాయుడు పర్యవేక్షించారు. నూతన కమిటీగామండల అధ్యక్షుడు: సుదర్శన్‌సహాధ్యక్షులు: రామాంజనేయులు నాయక్, శంషాద్ బేగంప్రధాన కార్యదర్శి: వీర మనోహర్ రెడ్డిఆర్థిక కార్యదర్శి: మధు ఎన్నుకోబడ్డారు. అలాగే మండల గౌరవ అధ్యక్షుడిగా ఈ.మద్దిలేటి నియమితులయ్యారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సి కమిటీ నియామకం చేయాలని, బకాయి ఆర్థిక ప్రయోజనాలను తక్షణం విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశ్వర్ గౌడ్ యూనియన్‌కు మైక్ సెట్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఎన్ఎస్ బాబు, జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, గోపాల్, రఘునాథ్, చంద్రశేఖర్ రెడ్డి, జి.సుబ్బరాయుడు, భాస్కర్ రెడ్డి, రాజగోపాల్,సంజీవ రాయుడు,లతీఫ్, అమీర్ భాష, రాజేష్, తేజస్విని, తిరుమలమ్మ, శ్రావణి, చక్రధర్, శశికిరణ్, శివ నాగన్న, జయరాం, రామకృష్ణుడు, ప్రసాద్, బొజ్జన్న పాల్గొన్నారు.

## చిన్నారులలో నైపుణ్యం పెంచాలి



**కర్నూలు, నవంబర్ 30, ప్రభాతవార్త :** చిన్నారులలో నైపుణ్యం పెరిగే విధంగా పెంచాలని రెవరెండ్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు. షరీన్ నగర్ లోని సీఎస్ఐ చర్చ్ లో సెయింట్ ఆంఢ్రూస్ డే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇందులో ప్రార్థనల అనంతరం చిన్నారులు బొమ్మలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారులలో కొత్త విషయాలు తెలుసుకోవాలని ఆసక్తి ఉంటుందని అలాంటి ఆసక్తికి పెద్దలు సహకరించాలన్నారు. అందులో భాగంగా చిన్నారులతో ఇలాంటి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయించడం అవసరం అన్నారు. దీంతో వారికి విషయ పరిజ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానం కూడా పెంపొందుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో ఉన్న ఆసక్తిని పెంచే విధంగా పెద్దలు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదే క్రమంలో క్రిస్మస్ వేడుకల గురించి ఆయన మాట్లాడారు. డిసెంబర్ మాసం వచ్చిందంటే ప్రపంచమంతా క్రిస్మస్ వేడుకల్లో మునిగితేలుతుందన్నారు. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులందరూ సిద్ధం కావాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐక్యతను చాటాలని సూచించారు. ఐక్యమత్యంతో ఎన్నో విజయాలు సాధించవచ్చునని రెవరెండ్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. చర్చి పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## కళాకారుడిని హత మార్చిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఆదోనిటౌన్, నవంబరు30, ప్రభాతవార్త;** నెల్లూరు జిల్లాలో డీవైఎఫ్ఐ నాయుకడిని హత మార్చిని ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు శ్రీకృష్ణ, చిరంజీవి డిమాండ్ చేశారు. నెల్లూరులో డివైఎఫ్ఐ నాయకులు, ప్రజా కళళకారుడు పెంచలయ్యను హతమార్చిన ఘటనను నిరసిస్తూ ఆదోని మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ నెల్లూరులో డీవైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య నివాసం ఉండే ప్రాంతంలో యువకులను మత్తు పదార్థాలకు బానిసలుగా కాకుండా గంజాయి విక్రయిస్తున్న ముఠాను అడ్డుకునేందుకు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారని, గంజాయి ముఠాపై పోరాటం చేశడని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకుని కక్ష్య పూరితంగా గంజాయి ముఠా ఓర్వలేనితనంతో పెంచలయ్యను కాపు కాచి హత్య చేశారని తెలిపారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, భవిష్యత్‌లో వీటిపైన మరింత తీవ్రస్థాయిలో పోరాటాలు సాగిస్తామన్నారు. వెంటనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ మండల నాయకులు చిరంజీవి, రమేష్, ఉసేని, నాయకులు పాల్గొన్నారు.

## ఆయకట్టు రోడ్లు లేక ఇబ్బందిపడుతున్న రైతాంగం



**పగిడ్యాల, నవంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తుంది. అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద ప్రజల సౌకర్యార్థం రోడ్లు వేస్తున్నారు. అయితే ఆయకట్టురోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయం. మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల, సంకిరేణిపల్లె, బీరవోలు, ప్రాతకోట, గణపురం, లక్ష్మాపురం, రైతువారిపల్లె గ్రామాల్లో పంటపొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్లు లేక ఆయాగ్రామాలకు చెందిన రైతుల కష్టాలు వర్షాకాలంలో వర్ణనాతీతం. సమాజానికి వెన్నెముక అన్నదాతైన రైతులు పొలాల్లో పండించిన పంటలను ఇళ్లకు తరలించేందుకు ఆయకట్టు రోడ్లు సరిగాలేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అందుకు నిదర్శనం పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట, గణపురం గ్రామాల సమీపంలోని ఆయకట్టు రోడ్డులు. గ్రామంలో శ్రైశైలం నీటిముంపుకు గురికావడంతో గ్రామాలను 1981లో పునఃనిర్మాణం చేపట్టారు. నాటి నుండి నేటివరకు ఆయకట్టు రోడ్ల మరమత్తుకు నోచుకోవడంలేదు. దీంతో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు సతమతమైపోతున్నారు. ఆయకట్టు రోడ్ల మరమత్తుకు నోచుకోకపోవడం విడ్డూరం. వర్షాకాలంలో రోడ్లపై పొలానుంచి వచ్చే వరద నీరు ప్రవహించడంతో పడమర ప్రాతకోటలో పొలాలకు నీరు అందించే పంటకాలువలా తయారైంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొలాల నుంచి పండించిన పంటను తరలించేందుకు నానాయాతన పడుతున్నారు. ఎద్దుల బండ్లు బురదలో ఇరుక్కపోవడంతో పాటు పలుమార్లు బోల్తాపడటంతో చేతికొచ్చిన వరిధాన్యం నేలపాలు అవుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఆయకట్టు రోడ్లులేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సమస్యను పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోకి వచ్చే సమయంలో ఆయకట్టు రోడ్లు కళ్లకు కట్టినట్లు కనిపించినా పట్టించుకోకపోవడం పట్ల నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఆయకట్టు రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు



**మహానంది, నవంబరు 30, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముల పూజలు నిర్వహించారు. ఆదివారం విజయవాడకు చెందిన సీనియర్ సివిల్‌కోర్టు జడ్జి రమణారెడ్డి దంపతులు, తెలంగాణ రాష్ట్రం సైబరాబాద్‌కు చెందిన జాయింట్ సి పి గురురాజ భూపాల్‌లు స్వామివారిని విడి విడిగా దర్శించుకున్నారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య వీరికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అనవాయితీ ప్రకారం వేదపండితులు నాగేశ్వరశర్మ వేదమంత్రోచ్చరణ మధ్య స్వామివారి కండువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. వారి వెంట పోలీసులు గంగాధర్, శేషన్న ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని 31 మందికి ఫైన్లు



**పాములపాడు, నవంబరు 30, ప్రభాతవార్తః** ట్రాఫిక్ రూల్స్ పాటించని 31 మంది వాహనదారులకు అపరాధ రుసుం విధించినట్లు పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రవరం టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈతనిఖీలో ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ పాటించనివారికి ఫైన్ విధించారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, సీటుబెల్టు ధరించి రహదారి సూత్రాలు పాటించా లన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సూచనలు చేశారు.

## శరీరం దేవాలయమైతే అందులో వున్న ఆత్మను దేవుడిగా తెలుసుకోవడం నిజమైన జ్ఞానం



**కర్నూలు విద్య, నవంబరు 30, ప్రభాతవార్తః** త్రైతసిద్ధాంత అధ్యాత్మిక గ్రంధాల ద్వారా దేవాలయముల నిజ అర్థం తెలియజేయబడుతుంది అని ఏడు గోపురాలు, ఏడు ద్వారాలు, ధ్వజస్థంభం, గంట, ప్రదక్షిణలు మొదలగు వాటికి సంబంధించిన రహస్యజ్ఞానం తెలియజేయబడుతుందని త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి వారు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని నంద్యాల ఏరియా చెక్‌పోస్టు దగ్గర త్రైత సిద్ధాంత భగవద్గీత అధ్యాత్మిక గ్రంధముల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శరీరం దేవాలయమైతే అందులో ఉన్న ఆత్మ దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానమని తెలిపారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుందన్నారు. ప్రతిఒక్కరు కర్మయోగం,విశిష్టిత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్యమైన ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామన్నారు. త్రైత సిదా ంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక చింతలపల్లి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కె వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, నారాయణమ్మ, నాగమద్దిలేటి, నాగలక్ష్మమ్మ, శేషన్న, వెంకటేశ్వరమ్మ, పార్థసారథి పాల్గొన్నారు.

## గంజాయి విక్రయాలకు అడ్డుకుంటే హత్య చేయడం దుర్మార్గం



**ఆత్మకూరు, నవంబర్30, ప్రభాతవార్తః** పెంచలయ్య ను హత్య చేసిన ఆగంతకులను కఠినంగా శిక్షించాలి అని డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ. రణధీర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు దాల్ వెంకటేశ్వర్లు కోరారు. పెంచలయ్య హత్యను వ్యతిరేకిస్తూ ఆదివారం పట్టణంలో ఆర్టిసి బస్టాండ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు డివైఎఫ్ఐ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కువ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. జరిగిన సభకు డివైఎఫ్ఐ మాజీ డివిజన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన వహించారు. మాట్లాడుతూ మాట్లాడుతూ2025 నవంబర్ 29 వతేది నాడు యువత గంజాయి,డ్రగ్ కు బానిసలు కావద్దని, చెడు వ్యాసానాలకు గురై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తన ఆటపాటలతో యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పెంచలయ్యను హత్య చేసి కిరాతకంగా చంపిన కిరాయి గుండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నెల్లూరు జిల్లాలోని డివైఎఫ్ఐ నగర నాయకులు ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్య ను కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు చేయడం అమానుసమని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు ప్రకటనలు విడుదల చేస్తున్నారే తప్ప ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్రతినిత్యం ఏదో ఒకచోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయని, ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి డ్రగ్స్ విక్రయాలను అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గంజాయి అమ్ముతున్న ముఠా నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పెంచలయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ పౌర సమాఖ్య నాయకులు ఏ సురేంద్ర, సిఐటియు పట్టణ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి భాస్కర్, తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు తుమ్మలూరు శివకుమార్ ,నబి, పాల శివుడు, గణపతి, అక్కిరాజు వలి రాజశేఖర్ సుధాకర్ సుధాకర్ దావీద్ వెంకటేశ్వర్లు జి వెంకటరాముడు పాల్గొన్నారు.

## చెరుకులపాడులో అనారోగ్యంతో తలారి లక్ష్మీదేవి మృతి

**వెల్దుర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో గ్రామ తలారి లక్ష్మీదేవి(56) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామసేవకుల సంఘం అధ్యక్షులు అయ్యస్వామి,సభ్యులు ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.ఆ తలారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.ప్రభుత్వం,అధికారులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.

## రూ.3 లక్షల వ్యయంతో నూతన షెడ్ ఏర్పాటు



**మంత్రాలయం, నవంబరు30, ప్రభాతవార్త;** మంత్రాలయం గ్రామ శివారులోని కొండాపురం ఆంజనేయస్వామి గుడి వద్ద దేవాలయం చుట్టూ రూ.3 లక్షల వ్యయంతో మంత్రాలయం కుమారస్వామి కుటుంబ సభ్యులు నూతన షెడ్ ఏర్పాటు చేయించారు. ఆదివారం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ పూజారులు కుమారస్వామి గారికి సతీసమేతంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని కుమారస్వామి తెలిపారు. అదేవిధంగా జనార్దన్‌రెడ్డికి కూడా శాలువా కప్పి సన్మానించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, హొండే హనుమంతు, హొండే గోపాల్, బొంబాయి నరసింహ్, హొండే నరసింహులు, హొండే భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి



**కల్లూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త :** కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ జాకీర్ హుస్సేన్‌కు అడిషనల్ డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయనను కల్లూరు మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యాయనీ కల్లూరు మండల ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తాజా పదోన్నతితో షేక్ జాకీర్ హుస్సేన్ అడిషనల్ డిప్యూటీ ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు



**హొళగుంద, నవంబరు30, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం వారపు పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించారు. అర్చకులు పంపస్వామి, మహేష్‌స్వామి పూజలు నిర్వహించారు. చిన్నారులు కుంకు, బండారు అంటించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## నిజాయితీ గల అధికారిపై కుట్రలు చేయడం తగదు



**నందికొట్కూరు,నవంబరు 30,ప్రభాతవార్త:** ఒక నిజాయితీ గల మండల తహసిల్దార్ బి.శ్రీనువాసులుపై కుట్రలు చేసి వీడియోను వైరల్ చేయడం తగదని ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీయడమేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఎపిజిఈఎ సంఘం తాలుకా అధ్యక్షుడు నరసరాజు మాట్లాడుతు విధులలో ఉన్న ఉద్యోగిపై అనుమతి లేకుడా వీడియో తీయడం చట్టరిత్యా నేరమని, చట్ట విరుద్ధంగా పనులు చేయక పోతే ఇలాంటి కుట్రలు చేయడం దారుణమని, ఒక మండల మెజిస్ట్రేట్ స్థాయి ఉద్యోగిపై ఇలా చేస్తే ఇక సామాన్య ఉద్యోగి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని ఆయన కోరారు. న్యాయ బద్దంగా అన్యాయం జరిగితే ప్రశ్నించ వచ్చనన్నారు. తహసిల్దార్ ఇప్పటికే నాగటూరు(కొణిదేల) పొలం విషయంలో పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేధికను పంపినట్లు ఆయన తెలిపారని కావున ఏదైన సమస్య ఉంటే ఉన్నతాధికారులతో చర్చించాలని ఆయన తెలిపారు. తహసిల్దార్‌కు ఏపిజిఈఎ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఏపిజిఈఎ కోశాధికారి రాముడు, సహాయ కార్యదర్శి జాకీర్, మద్దిలేటి పాల్గొన్నారు.

## అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు



**తుగ్గలి,నవంబరు 30,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళతున్నదని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని శభాష్‌పురం గ్రామంలో రైతన్న మీ కోసం స్తానిక టిడిపి నాయకులు మోహన్, శ్రీరాములు, సోమశేఖర్‌గౌడ్ లతో కలిసి నిర్వహించారు. రైతులకు పంచసూత్ర ప్రణాళిక ఉద్దేశ్యమని ఉపయోగాలను వారు వివరించారు. ఆయన మాట్లాడుతు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచసూత్రాల విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ రంగంలో పెను మార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. ఎప్పుడు ఏకష్టం వచ్చిన రైతు నిలబడేలా వ్యవసాయం కొనసాగించేలా ఒక వ్యవస్థ ఉండాలి, రైతుకి భరోసా ఇవ్వగలల శాశ్వత పరిష్కారానికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువస్తున్నారు. ఆ నిర్ణయమే రైతన్న మీ కోసం కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాలకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను అరెస్టు చేయాలి



**నందికొట్కూరు,నవంబరు 30,ప్రభాతవార్త:** సిపిఎం నాయకుడు ప్రజా నాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను నడిరోడ్డుపై హత్య చేసిన గంజాయి ముఠాను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కర్ణ అధ్యక్షతన సిపిఎం ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్‌లో నిరసన తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు నెల్లూరు జిల్లాలో శుక్రవారం పట్ట పగలు కుటుంబ సభ్యులతో కలిసి వెళుతున్న పెంచలయ్యను నడిరోడ్డుపై గంజాయి ముఠా దారుణంగా హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ హత్య చేసిన వారిని మూడు రోజులు అయిన అరెస్టు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా విస్తరిస్తున్న తీరు ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని, ఇప్పటికే మద్యం బెల్టుషాపుల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఏరులై పారుతున్నదని, పట్టపగలే హత్యలు, కిడ్నాపులు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్న పాలక వర్గం చూచిచూడనట్లు వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు. పెంచలయ్య ప్రజా నాట్యమండలి కళాకారుడుగా సమాజంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించాలని వాటి వల్ల ప్రజలకు ఎలాంటి హాని జరుగుతుందో ప్రజలను చైతన్యం చేసేవాడని అటువంటి వ్యక్తిని దారుణంగా హత్య చేయడం పిరికిపంద చర్య అని ఆయన తెలిపారు. సిపిఎం పార్టీ నాయకులు నక్కస్వాములు, టి.గోపాలకృష్ణ, బెస్తరాజు, శ్రీనువాసులు, నాగన్న, ఉస్మాన్‌బాష, ఈశ్వరమ్మ, మద్దమ్మ పాల్గొన్నారు.

## మొలగవల్లి బీసి కాలనీలో సిసి రోడ్డుకు భూమి పూజ



**ఆలూరు,నవంబరు 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో బీసి కాలనీలో దాదాపు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు ఆదివారం గ్రామ ఎంపిటిసి బంగారు సునంద పటేల్ యాదవ్, గ్రామస్తులు భూపేష్, అశోక్, మోకా మల్లయ్య, ఈరన్న, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీరాములు, :హనుమప్ప,విశ్వచంద్ర భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో సిసి రోడ్లు చాల వేశామని, ఇప్పటికే గ్రామంలో రూ.55లక్షలతో సిసి రోడ్లు వేశామని, కేవలం నెల రోజుల్లోనే రూ.36 లక్షలతో ఎంపిపి ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు వేసి టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతితో ప్రారంభోత్సవం చేశామన్నారు. గ్రామస్తుల సహాకారంతో గ్రామంలో మరిన్ని రోడ్లు, డ్రైనేజీలు వేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోమశేఖర్, సేకన్న, లింగన్న, వెంకటేష్, పూల రామాంజనేయులు, నాగన్న, బాబు, డా.వలి పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనికీలు

**: నేరప్రవృత్తికిస్వస్తిసమాజములో మంచి పౌరుగా మెలగండి**



**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా యస్‌పి సునీల్‌షెరాన్ అదేవాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనికీలు చేపట్టారు. నేర ప్రవృత్తిని మాని సమాజములో మంచి పౌరుగా జీవించాలని అసాంఘిక కార్యకాలాపాలకు పాల్పడుతున్న వారిని హెచ్చరించారు. ప్రస్తుతము జీవిస్తున్న విదానము జీవనోపాదికి చేస్తున్న వృత్తులపై అరాతీవారు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలల్లో పాల్గొన రాదని మీపై నిరంతరము నిఘా ఉంటుందని పోలీసు మాటలు వికుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టంప్రకారము కఠిన చర్యలు తీసుకోవడము జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. అందులో బాపగా కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ బాగంగా అనుమానితుల నేరచిత్ర గలవారి రౌడీ షీటర్ల ఇళ్లో సోదాలు చేపట్టారు. సరైన ధృవపత్రాలు లేని 15వాహనాలను 85 అక్రమ మద్యం బాటిలన్సను 20లీటర్లనాటు సారియని స్వాదీనము చేసుకున్నారు. నంద్యాల తాలూక పోలీసే స్టేషన్ పరిదిలో వైయస్‌అర్ నగరు. నందివర్గంస్టేషన్ పరిదిలో రామకృష్ణాపురము గ్రామంలో అవుకు స్టేసన్ పరిదిలో ఇస్రానాయక్ తాండ నందికొట్కూరు పరిదిలో మిడుతూరుస్టేసన్ పరదిలో చెరుకుచెర్ల అత్మకూరు సర్కిల్ పరదిలో కొత్తపల్లిస్టేసన్ పరిదిలో ముసలమడుగు గ్రామంలో మారుతీనగరు, గ్రామాల్లో తనికీ చేట్టి అక్కడ సోదాలు చేశారు.

# కలుగోట్లలో అప్పులబాధతో.. రైతు ఆత్మహత్య

- తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న రైతు..
- రూ.10లక్షల దాకా అప్పులు ఉన్నట్లు సమాచారం..



**వెల్దుర్తి, నవంబర్30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో ఆదివారం చింతమాను మద్దయ్య(55) అనే రైతు తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు తనకున్న 1 ఎకరా 25సెంట్ల భూమితో పాటు మరో5 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే గత ఏడాది వేసిన వేరుశనగ పంట, ఈ ఏడాది వేసిన మొక్కజొన్న, తదితర పంటలు సరిగా పండక, దిగుబడి రాక పంటల సాగుకై చేసిన అప్పులు పెరిగిపోయాయి. దాదాపు రూ.10లక్షల దాకా అప్పులు ఉన్నట్లు తెలిపారు. ఈ అప్పులు ఎలా తీర్చాలో అని జీవితంపై విరక్తి చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు మృతుని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ రైతు మృతదేహాన్ని వెల్దుర్తి సిహెచ్‌సిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇతనికి భార్య లక్ష్మీదేవి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ యజమాని పోగుట్టుకున్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు. గ్రామసర్పంచ్ మద్దిలేటి, గ్రామపెద్దలు ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# 3 లక్షల వ్యయంతో నూతన షెడ్ ఏర్పాటు



**మంత్రాలయం టౌన్ నవంబర్30, ప్రభాతవార్త :**

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం గ్రామ సమీపంలో ఉన్న కొండాపురం ఆంజనేయ స్వామి గుడి దగ్గర దేవాలయం చుట్టూ రూ 3 లక్షల వ్యయంతో మంత్రాలయం నాకు చెందిన కుమారస్వామి కుటుంబ సభ్యులు నూతన షెడ్ ఏర్పాటు చేయించారు. అలాగే ఆదివారం ఆంజినేయ్య స్వామి వారి కి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం



పూజారులు కుమారస్వామి కి, సతీసమేతంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి, సత్కరించి సన్మానించారు. దేవాలయం అభివృద్ధి కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని కుమారస్వామి తెలిపారు. అదే విధంగా జనార్దన్ రెడ్డి, కుడా శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, హాండే హనుమంతు, హాండే గోపాల్, బొంబాయి నరసింహ, హాండే నర్సింహులు, హాండే భీమేష్ తదితరులు ఉన్నారు.

# నేడు గ్రీవెన్సు ప్రజా సమస్యల ఫిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల జిల్లా కలెక్టరు కార్యాలయంలోని పిజిఆర్‌యస్ నందు ప్రజా పిర్యాదుల స్వీకరన కార్యక్రమమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమము ఉదయం 9.30నుండి నిర్వహించడము జరుగుతుందని ఈగ్రీవెన్సు కార్యక్రమము డివిజన్ నియోజక , మండల కేంద్రాల్లో కూడా నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. పిర్యాదుదారులు అక్కడిక్కడే వారి సమస్యనలు వినిపించాలని చెప్పారు.

# ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభం

- క్రీడల్లో రాణించాలి ; సీఐ రామలింగయ్య

**ఆదోనిటౌన్, నవంబరు30, ప్రభాతవార్త;**

నారాయణ పాఠశాలలో ఆదివారం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీటౌన్ సీఐ రామలింగమయ్య, పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్, ఆదోని డివిజనల్ స్పోర్ట్స్ సెలక్షన్ కో ఆర్డినేటర్ రామన్న, చాంప్స్ జోనల్ కో ఆర్డినేటర్ ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు ఆత్మవిశ్వాసం, టీమ్ స్పిరిట్, నాయకత్వం పెంచుతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ ప్రదర్శించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా విద్యార్థుల్లో క్రీడను క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు చదువు, క్రీడల పట్ల శ్రద్ధ కనబరిచి రాణించాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# డిసెంబర్ 8న జాబ్ మేళా..

: మంత్రి టీజీ భరత్..




**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 30 ప్రభాతవార్త :**

డిసెంబర్ 8వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో డిసెంబర్ 8వ తేదీ నగరంలోని కె.వి.ఆర్ మహిళా కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార పోస్టర్ను మంత్రి టీజీ భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకంతో పాటు మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారని చెప్పారు. గతంలో నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించామని, ప్రస్తుతం నగరంలోని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 8వ తేదీ జరగనున్న జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో దాదాపు 1350 ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఇందులో పాల్గొని ఉద్యోగాలు పొందాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వేగంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# నేడు కరివేములకు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి రాక

- టీడీపీ ఇన్‌చార్జి చేతులమీదుగా పింఛన్ల పంపిణీ

**దేవనకొండ, నవంబరు30, ప్రభాతవార్త;**



మండలంలోని కరివేముల గ్రామానికి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి సోమవారం రానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి పాల్గొంటారన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కూటమి పాలనలో రైతులు సుభిక్షం -ఎమ్మెల్యే

**వెలుగోడు, నవంబరు 30, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో చంద్రన్న పాలనలో రైతులు అందరు సుభిక్షంగా ఉన్నారని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్తానిక గుర్రంపేటలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ది పొందిన రైతుల ఇళ్ళ వద్దకు వెళ్ళి రైతుల కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పంచ సూత్రాల ప్రణాళికతో రైతులకు అభివృద్ధి చేసేందుకు సి.ఎం.చంద్రన్న అహర్నిషలు కృషి చేస్తున్నారని, ప్రజలు రైతులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మండ్ల శివశంకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం, పట్టణ టిడిపి అధ క్షులు మోమిన్‌రసూల్, ఎం.సుధాకర్‌రెడ్డి, వై.సుధాకర్‌రెడ్డి, వజీర్, వ్యవశాఖ ఏవో స్వాతి, తహసిల్దార్ శ్రీనువాసులుగౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, నాయకులు రఘుస్వామిరెడ్డి, భాష, సర్వరాజ్‌ఖాన్, టైలర్ సయ్యద్, నడిపి స్వామన్న, అంబాల రామకృష్ణారెడ్డి, మజీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు30, ప్రభాతవార్త :**

లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

- గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**హొళగుంద, నవంబరు30, ప్రభాతవార్త;**



రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలకేంద్రమైన హొళగుందలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కూడ్లూరు ఈరప్ప కుమారుడి వివాహ వేడుకల్లో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ డా.తిప్పయ్య సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడారు. గత 25 సంవత్సరాల నుంచి ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ జెండా ఎగరలేదన్నారు. అతి తక్కువ ఓట్ల తేడాతో టీడీపీ పార్టీ ఎమ్మెల్యే స్థానం కోల్పోయిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండాను ఎగుర వేస్తామన్నారు. హొళగుంద మండలం టీడీపీ పార్టీకి కంచుకోట అని, అన్ని గ్రామాల్లో టీడీపీ పార్టీ గ్రామస్థాయిలో బలోపేతమయ్యిందన్నారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమిష్టి సహకారంతో ముందుకెళ్లాలన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి నిర్మాణం విషయంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి దిశలో ముందుకెళ్తుందన్నారు. ఎన్నో కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అంతకముందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు హొళగుంద బస్టాండులో టపాకాయలు పేలుస్తూ, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అలాగే దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణలను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, టీడీపీ సీనియర్ నాయకులు గోవింద్‌గౌడ్, దుబ్బ ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, వందవాగిలి సత్యనారాయణరెడ్డి, లెజెండ్ (ఎన్.సి.శివప్రకాష్), నాయకులు తోక వెంకటేష్, మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వివాహిత మృతి



**కోవెలకుంట్ల, నవంబరు 30, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల మండల పరిదిలోని అమదాల, సౌదరదిన్నె గ్రామాల మద్యలో 40 సంవత్సరాల వివాహిత రైలు కింద పడి మృతి చెందినదని రైల్వే సిఐ యం.శ్రీనాదరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల మండల పరిదిలోని అమదాల మెట్ట వద్ద రైల్వే ట్రాక్ 40 సంవత్సరా వివాహిత మృతిచెందినది తల మొండెము వేరుగా పడి ఉందని చెప్పారు. అమె వంటిపై నలుపు ఎరుపు గోల్డ్‌కలరు చేక్స్‌కలిగిని జాకెట్ నలుపు కలరు లంగా ఎరుపు నలుపు బ్రౌన్ కలరు కలిగిన బెడ్ షీట్ ఉందని చెప్పారు ఎత్తు 5.2 వర్ణము తెలుపురంగు 10ఇంచులనలుపు రంగు వెంట్రుకలుతలపైన కలవు కుడి చెయ్యిమోచేతికి పూలడిజైన్‌గల పచ్చ బొట్టు కలదు ఇతర అనవాల్లు ఎడమ కాలికి నలుపు రంగు తాడు మెడలోమంగల సూత్రము వంటిచైన్ చేతికి గాజులు మరియు కాలిమెట్టెలు దరించి ఉన్నదని చెప్పారు.

# అక్రమంగా అడవుల నుండి కలపను తరలిస్తే శిక్ష తప్పదు

-వాహనం సీజ్ కేసు నమోదు

- అధికారి నాసిర్ ఝా



**బండిఆత్మకూరు, నవంబరు 30, ప్రభాతవార్త॥**

అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అని అడవుల నుండి అక్రమంగా కలపను తరలిస్తే శిక్ష తప్పదని బండిఆత్మకూరు అటవీశాఖ అధికారి నాసిర్ ఝా హెచ్చరించారు. ఈక్రమంలో ఆదివారం ఉదయం బోలెరో వాహనంలో అక్రమంగా తరలిపోతున్న బోలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అనంతరం వాహనాన్ని గాజులపల్లి ప్రభుత్వ కలప డిపోకు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి నుండి అక్రమంగా వెదురు, మరియు కలపను తీసుకువచ్చి గృహోపకరణాలు చేసి అక్రమ రవాణాచేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలా తెచ్చినవారు, కొన్నవారు కూడ శిక్షార్హులు అవుతారని వారిపై కూడ చట్టరీత్యా కేసులు నమోదుచేస్తామన్నారు. ఆయన వెంట ఉప అటవీక్షేత్ర అధికారి హైమావతి, సెక్షన్ అఫీసర్ కాశీం నాయక్, మొబైల్ పార్టీ నాగేంద్రయ్య, అటవీశాఖ సిబ్బంది ప్రసన్న, రాజేష్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పోలీసులు

: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి .

**కర్నూలు నవంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి



**తుగ్గలి, నవంబరు 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన కొట్టం రాధాకృష్ణ (48) ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు క్రింద పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబసభ్యుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబానికి మండల టిడిపి ఇన్‌చార్జ్ తిరుపాల్ నాయుడు ప్రగాడ సానుభూతిని తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, కూతురు కలరు. మృతుని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల నరసింహులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే.. బీజేపీ లక్ష్యం



- బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ

**దేవనకొండ, నవంబరు30, ప్రభాతవార్త;**

ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ అన్నారు. ఆదివారం దేవనకొండ మండలంలో మండలాధ్యక్షుడు కిరణ్‌కుమార్ సూచన మేరకు పొట్లపాడు బూత్ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో దాదాపుగా పొట్లపాడు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బీజేపీలోకి చేరారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు మెచ్చి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశానికి ధర్మానికి పని చేయాలన్న ఉద్దేశ్యంతో పార్టీలోకి చేరినట్లు తెలిపారు. పార్టీలోకి చేరిన వారికి బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ అని, దేశంలో దాదాపుగా 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉండే పార్టీ బీజేపీ అని తెలిపారు. బీజేపీ కుటుంబంలోకి మిమ్మల్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు, సీనియర్ నాయకులు తిమ్మప్ప, మాజీ అధ్యక్షులు రవి, యువ మోర్చా నాయకులు శ్రీనివాస్ ఆచారి, మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి, మండల ఉపాధ్యక్షులు హుసేని, బీజేపీ నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**అవుకు రూరల్, నవంబరు 30, ప్రభాతవార్త॥**

మద్యానికి బానిస అయిన బుర్ర పుల్లయ్య ప్రతిరోజు తాగుతూ పనిపాట లేకుండా జూలాయిగా తిరుగుతుండడంతో భార్య భర్తలు తరుచు గొడవపడుతుండేవారు. దీంతో భార్య హరిత తమ పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన పుల్లయ్య ఇంటివద్దనే పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలోకి వెళ్లిపోవడంతో గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుర్ర పుల్లయ్య (36) ఆదివారం మృతిచెందారు. మృతుడి తండ్రి బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు అవుకు పోలీసులు తెలిపారు.

# అనారోగ్యంతో గ్రామసేవకుడు మృతి

- నివాళులు అర్పించిన రెవెన్యూ అధికారులు

**మంత్రాలయం, నవంబరు30, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామానికి చెందిన గ్రామసేవకుడు కౌలుట్లయ్య(60) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. గ్రామసేవకుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ రమాదేవి గ్రామసేవకుడి కుటుంబాన్ని పరామర్శించాలన్న ఆదేశాల మేరకు ఆర్ఐ జనార్ధన్‌రావు బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామసేవకుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట వీఆర్ఏ భీమయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.